సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

91829 05602 నంబర్‌లో సంప్రదించండి

క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళ వారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారా ధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గం టల వరకు నిర్వహించిన ఈ పూజలో పలు వురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్ర మంలో ఆలయ ఈవో కె. శోభారాణి, ఏఈవో రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుడి తిరువీధి ఉత్సవం



పద్మనాభం: మండలంలోని మద్దిలో మంగళ వారం శ్రీకృష్ణుడి ప్రతిమ ఊరేగింపు ఘనంగా జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఈ నెల 16వ తేదీన మద్దిలో ఈ ప్రతిమను నిలిపారు. ప్రతిమను ప్రతిష్ఠించి 11 రోజులైన సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు. మద్దిలో ప్రారంభమైన ఊరేగింపు పద్మనాభం జంక్షన్ వరకు సాగింది. ఊరేగింపు అనంతరం ఈ ప్రతిమను విజయరాంపురంలోని కె.త్రినాథ రావు ఇంటికి తీసుకువెళ్లి ప్రతిష్ఠించారు. ఈ సం దర్భంగా కోలాటం వంటి సాంస్కృతిక ప్రదర్శ నలు నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కంటుబోతు రాంబాబు, భీమిలి జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

తాటిచెట్లపాలెం: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు పం పిణీ చేశారు. నియోజకవర్గంలోని 24, 25, 43, 54వ వార్డులకు చెందిన పలువురు లబ్ధిదారు లకు సుమారు రూ. 4.84 లక్షల చెక్కులు అం దజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకు మార్ రాజు మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఎవరైనా అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొందితే, వారి ఒరిజినల్ బిల్లులను తన కార్యాలయంలో అందజేస్తే, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చా రు.కార్యక్రమంలో కూటమి నాయకురాలు శ్యామలదీపిక, వార్డు మండల అధ్యక్షులు బార్ల బాలకృష్ణ, నారా కిషోర్, నాగరాజు, నాని, రఘు, మోహన్, భాస్కర్, దివాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ బయోపిక్ 'అర్జున్ చక్రవర్తి'



సందడి చేసిన సినిమా యూనిట్

దాబాగార్డెన్స్: కబడ్డీ క్రీడాకారుడి జీవితంపై ఆధారపడిన వాస్తవగాథ 'అర్జున్ చక్రవర్తి' సినిమా ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం మంగళవారం నగ రంలో ఓ హోటల్‌లో విలేకరులతో మాట్లాడిం ది. అర్జున్ చక్రవర్తి కేవలం ఒక సినిమా కాదు, ఇది నా తొమ్మిదేళ్ల కష్టం. కబడ్డీ చాంపియన్ జీవి తంపై దర్శకుడు విక్రాంత్ రుద్ర ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని హీరో విజయరా మరాజు అన్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని, ఇప్పటికే మం చి స్పందన వస్తుందని అన్నారు. ఇప్పటికే ఈ సినిమా 46 అంతర్జాతీయ ఫిల్మ్ అవార్డులు గెలు చుకుందని, ఇటీవల విడుదలైన ట్రైలర్ సిని మాపై అంచనాలు పెంచిందని నిర్మాతా శ్రీని గుబ్బల అన్నారు. ఈ సినిమా ప్రేక్షకులందరికీ నచ్చుతుందని, గొప్ప థియేట్రికల్ అనుభూతిని ఇస్తుందని నటుడు దయానంద రెడ్డి (పుష్ప–2 ఫేమ్) పేర్కొన్నారు. దర్శకుడు ఈ సినిమాను అద్భుత స్థాయికి తీసుకెళ్లారని హీరోయిన్ సిజా రోజ్ అన్నారు. నటుడు దుర్గేష్ మాట్లాడారు.

జోరువాన



అక్కయ్యపాలెం రోడ్డులో జోరుగా కురుస్తున్న వర్షం



మహారాణి పార్లర్ కూడలిలో వర్షంలో ఆకుకూరలు విక్రయిస్తున్న వృద్ధురాలు

- చవితి మార్కెట్లకు ఇబ్బందులు
- వర్షంలో తడుస్తూనే పూజాసామగ్రి కొనుగోళ్లు

సీతంపేట: వినాయక చవితి పండుగ ఏర్పాట్లను ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం తీవ్రంగా ప్రభావితం చేసింది. సాధారణంగా పండుగకు ముందురోజు సందడిగా ఉండే మార్కెట్లు, పూజా సామగ్రి దుకాణాలు వర్షం కారణంగా కళత ప్పాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం రాత్రి మొదలైన వర్షం మంగళవారం కూడా కొనసాగడంతో జనం ఇళ్లకు పరిమితమయ్యారు.

రామాటాకీస్ రోడ్, సీతంపేట, శంకరమఠం రోడ్, అక్కయ్యపాలెం, దొండపర్తి, నరసింహనగర్ వంటి ప్రాంతాల్లో పూజా సామగ్రి, విగ్రహాలు విక్రయించే చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాలను చవిచూశారు. లక్షలు వెచ్చించి కోల్‌కతా నుంచి తెప్పించిన మట్టి వినాయక విగ్రహాలు వర్షంలో తడవకుండా కాపా డుకోవడానికి వారు పడ్డ అవస్థలు అన్నీ ఇన్నీ కావు. వర్షంలో తడుస్తూ వ్యాపారం చేసినా కొనేవారు లేక పెట్టుబడి వస్తుందా లేదా అన్న ఆందోళనలో వ్యాపారులు ఉన్నారు. మామిడి కొమ్మలు, పత్రి, పూలు వంటివి అమ్మే రైతులు కూడా తీవ్రంగా నష్ట పోయారు.

మండపాల ఏర్పాటుకు ఆటంకం....

వీధుల్లో స్థానిక యువత మండపాలు నిర్మించి వినా యక నవరాత్రి ఉత్సవాలు ఏటా పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. ఎడతెరిపి లేని కార ణంగా మండపాల నిర్మాణానికి వీలులేకుండా పోయింది. అక్కయ్యపాలెం, సీతంపేట, రామచం ద్రానగర్, నందగిరినగర్ ప్రాంతాలలో మమడ పాల నిర్మాణం సగంలో నిలిచిపోయింది. గత 36 ఏళ్లుగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని.. ఎప్పుడూ వర్షంతో ఇంతలా ఇబ్బంది పడలేదని అక్కయ్యపాలేనికి చెందిన ఉత్సవ నిర్వాహకుడు జగదీష్ తెలిపారు.



జోరు వర్షంలో తోపుడు బండి వ్యాపారి ఇక్కట్లు



అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్‌లో రెయిన్‌కోట్‌తో వర్షంలో పత్రి విక్రయిస్తున్న వ్యాపారులు



శంకరమఠం రోడ్డులో మట్టి ప్రతిమలు కొనేవారి కోసం ఎదురు చూస్తున్న వ్యాపారులు



నరసింహనగర్ రైతుబజార్‌లో వినియోగదారుల పాట్లు

పూలకు రెక్కలు..

వినాయక చవితి సందర్భంగా పూలు, టెంకా యల ధరలు పెరిగిపోయాయి. రెండు రోజుల వరకు కిలో రూ. 200 నుంచి రూ. 250 వరకు ఉండే పలు రకాల పూల ధరలు రెట్టిం పయ్యాయి. చవితి కారణంగా వినాయకుడికి మండపాలతో పాటు ఇళ్ల వద్ద పూలు వినియో గించడంతో వాటి ధరలు అమాంతంగా పెరిగి పోయాయి. రైతు బజార్లలో సోమ, మంగళవా రాల్లో గులాబీలు, చామంతి, బంతి పూలు మిక్సింగ్ 100 గ్రాములు రూ.50, కిలో రూ.500 చొప్పున విక్రయించారు. వీటితో పాటు దాలియా పువ్వు ఒకటి రూ. 10, కలువ పువ్వు ఒకటి రూ.20 చొప్పున విక్రయించారు. వీటికి తోడు ప్రతి ఒక్కరు వినాయుడి వద్ద ముఖ్యంగా వినియోగించే టెంకాయి సైజులను బట్టి రూ.35, రూ. 40, రూ. 50 చొప్పున విక్రయించారు.

రైతు బజార్ కళకళ



పూజాసామగ్రీ కొనుగోలు చేస్తున్న వినియోగాదారులు



సీతమ్మధార రైతుబజార్‌లో..



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న వరప్రసాద్

కంచరపాలెం: వినాయక చవితిని పురస్కరించుకుని మంగళవారం కంచరపాలెం, ఊర్వశి కూడలి, ఐటీఐ జంక్షన్, 104 ఏరియా మార్కెట్లు జనసందోహంతో నిండిపోయాయి. ముఖ్యంగా కంచరపాలెం రైతుబజా ర్‌లో వినియోగదారులు అధిక సంఖ్యలో కనిపిం చారు. వినాయక చవితికి అవసరమైన పూజా సామాగ్రిని ప్రజలు ఉత్సాహంగా కొనుగోలు చేశారు. కంచరపాలెం కూడలిలోని నేతాజీ ఫ్లైఓవర్ నుంచి ఊర్వశి కూడలి వైపు వెళ్లే బీఆర్‌టీఎస్ రహదారిపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో రోడ్లు కిక్కిరిసిపో యాయి. వ్యాపారులు వినాయక విగ్రహాలు, పత్రి, ఇతర పూజా సామాగ్రి ధరలను పెంచి విక్రయిం చారు. ఉదయం నుంచి కురిసిన వర్షాలు సాయం త్రానికి తగ్గుముఖం పట్టడంతో కొనుగోలుదారుల రద్దీ మరింత పెరిగింది. ఈ రద్దీ వల్ల కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీసులు తీవ్రం గా శ్రమించారు.

తాటిచెట్లపాలెం: వినాయకచవితి సందర్భంగా మార్కెట్లు హడావుడిగా మారాయి. ఏ రోడ్డు చూసినా సందడిగా, జనంతో నిండిపోయాయి. మంగళవారం సీతమ్మధార రైతుబజార్ సెలవు రద్దు చేయడంతో కొనుగోలుదారులు పోటెత్తారు. వర్షం కురుస్తున్నా పూజ సామగ్రి కోసం ప్రజలు తరలివచ్చారు.

వైశాఖి స్పోర్ట్స్ పార్కులో..

మురళీనగర్: వినాయక చవితి ఉత్సవాల సందర్భం గా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, మాధ వదార యువసమాజం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మంగళవారం వైశాఖి స్పోర్ట్స్ పార్క్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్క్ అధ్యక్షుడు ఎస్. వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యా వరణ హితమైన మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని సూచించారు. మొత్తం 500 మట్టి వినాయక ప్రతిమలు మరియు వినాయక వ్రతకల్పం పుస్తకాలను స్థానికులకు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవ యువ సమా జం కన్వీనర్ ఎస్. రామగోపాల్, అలాగే వి. వెంకట రావు, కేవీ రమణ, ఎస్. భానుప్రకాష్, బి. రాము, ఎన్. రాము, విజయ్ కుమార్, పి. ఉదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన



మాట్లాడుతున్న మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రూప

దాబాగార్డెన్స్: మహిళలకు ఏదైనా సమస్య ఎదురైన ప్పుడు 100కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలోనే సహాయం అందుతుందని రిటైర్డ్ ఆదాయపు పన్ను కమిషనర్ వడ్డాది అప్పలరాజు పేర్కొన్నారు. అల యన్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో సింహాద్రి టీఎంటీ, విశాఖ సిటీ మహిళా పోలీస్ స్టేషన్ సంయుక్తంగా మంగళవారం మహిళల భద్ర తపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో చదివిస్తున్నారని, వారి ఆశలు వమ్ము చేయొద్దని కోరారు. మహిళల భద్రతపై అనేక చట్టాలు, పథకాలు, నివారణ చర్యలు అమల్లో ఉన్నాయని, ప్రభుత్వ చట్టాలతో పాటు మహిళలు తమ భద్రత కోసం జాగ్రత్తలు తీసుకోవాలని, అవ సరమైతే పోలీసులకు కాల్ చేయడం, ఒంటరిగా వెళ్లకుండా కుటుంబ సభ్యులతో వెళ్తుండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అప్రమత్తమై పోలీసులకు కాల్ చేయడానికి వెనుకా డకూడదని, డయల్ 100కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో సహాయం అందుతుందన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై యు.రూప మాట్లాడుతూ అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని, మీ చుట్టే మానవ రూపంలో కీచకులు ఉంటారని, అవస రమైతే తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా నిత్యం ఎక్కడో చోట మహిళలపై లైంగికదా డులు జరుగుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామని, నెలలు నిండని పసికందులు, యువ తులు, ఇంటి వద్దనే ఉంటున్న వృద్ధులు.. ఇలా వయసుతో సంబంధం లేకుండా విచక్షణ మరచి మనిషి రూపంలో ఉన్న మృగాళ్లు అఘాయిత్యాలకు పాల్పడతున్నారని చెప్పారు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగామ్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల విషయంలో అప్రమత్తంగా ఉండాల న్నారు. కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాసరెడ్డి, ఎంఎస్ కుమారి, మళ్ల అప్పలరాజు, అలయన్స్ కాలేజీ హోటల్ మేనేజ్‌మెంట్ చైర్మన్ కొల్లా సతీష్‌కు మార్, డాక్టర్ బీఏఎన్ నంద, ఆర్.కిరీటికుమార్, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, హిమా హ్యూమానిటే రియస్ వ్యవస్థాపక కార్యదర్శి టీవీడీ దాస్ తదిత రులు పాల్గొన్నారు.

బుల్లయ్య కళాశాలలో రక్తదాన శిబిరం



బుల్లయ్య కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

సీతంపేట: స్థానిక లంకపల్లి బుల్లయ్య కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇం డియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి అద్భుతమైన స్పం దన లభించింది. ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్న ప్పటికీ, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్లు, అధ్యాపకులు, సిబ్బంది ఎంతో ఉత్సా హంగా రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సుమారు 400 యూనిట్ల రక్తం సేకరించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సి పాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఈ శిబిరంలో భాగమయ్యారు.

విజయగణపతి ఆలయంలో ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో విజయగణపతి



శంకరమఠం రోడ్‌లో నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న విజయగణపతి ఆలయం

సీతంపేట: స్థానిక శంకరమఠం రోడ్ మధురానగర్‌లో కొలువైన శ్రీవిజయ గణపతి ఆలయంలో బుధవారం నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు వినాయక నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ వ్యవస్థాపకులు ఎన్.నిర్మల గిరిడిరాజు తెలిపారు. ప్రతి రోజూ గణపతికి విశేష అభిషేకాలు, సహస్ర నామార్చన, అలంకరణ నిర్వహిస్తామని తెలి పారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం గణపతి హోమం, పూర్ణాహుతి, అభిషేకం, సాయంత్రం వేళ దీపారాధన, విశేష అలంకరణ, ప్రసాత వితరణ జరుగుతుందన్నారు. ప్రముఖ టీవీ, రేడియో ఆర్టిస్టు జి.నారాయణ బృందంచే నాదస్వర కచేరి, సెప్టెంబరు 14న ఆలయం వద్ద మహాఅన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని అర్చకులు త్యాగ రాజన్‌స్వామి తెలిపారు.

శ్రావ్యంగా బెంగళూరు బ్రదర్స్ కర్ణాటక గాత్ర కచేరి



కీర్తనలు ఆలపిస్తున్న బెంగళూరు బ్రదర్స్

మద్దిలపాలెం: విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడ మీ కళాభారతి వార్షిక సంగీత,నృత్య, నాటక ఉత్స వాల్లో నాలుగో రోజు మంగళవారం ప్రఖ్యాత కర్ణా టక గాత్ర విద్వాంసులు బెంగళూరు నివాసు లు' బెంగళూరు బ్రదర్స్' గా పేరుగాంచిన హరిహరన్, అశోక్ సోదరుల గాత్రయుగళం రసవత్తరంగా సాగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొ న్న అభిలాష్,దివ్యభిలాష్, కళాభారతి అధ్యక్షులు రాజు, కార్యదరి డాక్టర్ గుమ్ములూరి రాంబాబు, కోశాధికారి పైడా కృష్ణ ప్రసాద్, పంతుల రమ, ప్రకాష్, పిల్ల రమణమూర్తిలు జ్యోతి ప్రజ్వలన చేశా రు.అనంతరం బెంగళూరు బ్రదర్స్ ఆలాపించిన కీర్తలను సంగీత ప్రియులను ఓలాలాడించాయి.

నేడు కూచిపూడి రూపకం

29 మంది నృత్య కళాకారులతో శ్రీ హరి లీలా కల్పత రువు' కూచిపూడి నృత్య రూపకాన్ని బుధవారం ప్రద ర్శించనున్నట్టు కార్యదర్శి రాంబాబు తెలిపారు. బెం గళూరుకు చెందిన కూచిపూడి నృత్యకారులచే ఈ కార్యక్రమం జరగనుందని చెప్పారు. ఈ కార్యక్ర మానికి అందరూ ఆహ్వానితులేనని ఆయన తెలిపారు.

పోరాటంతోనే సమాన పనికి సమాన వేతనం



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

గోపాలపట్నం: సమాన పనికి సమాన వేతనం సాధించేందుకు పోరాటం చేయాలని ఏపీ మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమా మహే శ్వరరావు పిలుపునిచ్చారు. గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో నిర్వహించిన జీవీఎంసీ కాం ట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ 11వ జిల్లా మహాసభలను ప్రారంభించారు. తొలుత పతాకాన్ని యూనియన్ గౌరవ అధ్యక్షుడు పి. వెంకటరెడ్డి ఆవి ష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరా డాలన్నారు. సిటు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ మాట్లాడుతూ సీఐటీయూ ఆలిండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. నివేదికను ఉరుకూటి రాజు సభలో ప్రవేశ పెట్టారు. సిటు జిల్లా సీనియర్ నాయ కుడు వెంకటరెడ్డి, గోపాలపట్నం జోన్ ప్రధాన కార్యదర్శి బలివాడ వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి నాయుడు కార్మికులనుద్దేసించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నూకీడు, నూకరాజు, అధిక సం ఖ్యలో జీవీఎంసీ కార్మికులు పాల్గొన్నారు.

రైలు ఫుట్‌గార్డు తగిలి వ్యక్తి మృతి

అగనంపూడి: దువ్వాడ రైల్వేస్టేషన్ సమీపంలోని తలారివానిపాలెం ఎదురుగా రైల్వే ట్రాక్‌పై ఇంజినీ రింగ్ నిర్వహణ పనులు నిర్వహిస్తుండగా రైలు ఫుట్ గార్డు తగిలి కాంట్రాక్ట్ కార్మికుడు మృతిచెందాడు. దువ్వాడ జీఆర్‌పీ సిబ్బంది తెలిపిన వివరాలు.. దువ్వాడ రైల్వేస్టేషన్‌కు సమీపంలోని తలారివాని పాలెం ఎదురుగా సోమవారం ట్రాక్ పనులు చేస్తుం డగా రైలు వెళ్తున్న క్రమంలో ఢీకొంది. ఈ సంఘట నలో అక్కడ పనులు నిర్వహిస్తున్న కొత్తవలస మం డలం దేవాడ ప్రాంతానికి చెందిన కోన అప్పలనా యుడు (57)కు ఫుట్ గార్డు తగిలింది. వెంటనే సిబ్బంది అగనంపూడి ప్రాంతీయ ఆస్పత్రికి తరలిం చారు. తలకు బలమైన గాయం కావడంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

నిత్యావసర సరకుల పంపిణీ

మురళీనగర్: మురళీనగర్‌లోని మా వాకర్స్ ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యం లో మదర్ థెరిసా 115వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, అసోసియేషన్ తరపున 15 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షుడు ఎస్. వరప్రసాద్, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు భాను ప్రకాష్, మా వాకర్స్ ఫ్యామిలీ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాస రావు, అలాగే కమిటీ సభ్యులు జీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా చవితి వేడుకలు



మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు

వినాయక చవితిని పురస్కరించుకుని హైవే వెంచర్స్ రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కింజరాపు ప్రభాకర్, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు, బ్రాంచి మేనేజర్లు రమణారావు, మాధవి, డైరెక్టర్లు తదితరులు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు.

-సీతంపేట

మెరైన్ సైన్సెస్‌పై వర్క్ షాపు



మాట్లాడుతున్న జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు

మహారాణిపేట: మెరైన్ సైన్సెస్ 2025 వర్క్‌షాప్ మంగళవారం ఫిషింగ్ హార్బర్ దగ్గరున్న సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ) కార్యాలయంలో డాక్టర్ జోయి కిజకుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిం ది. ఈ కార్యక్రమంలో సర్వే విధి విధానాలు, తీరప్రాంత మత్స్య కార గ్రామాలు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు, మౌలిక సదుపాయలు, వసతులు, బోట్లు, వలలపై ఎన్యూమరేటర్స్ సహాయంతో సర్వే నిర్వహించి గణాంకాలు తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మణరావు మెరైన్ సైన్సెస్ గురించి వివరించారు.